# చెప్పుకోండి చూద్దాం!

- కూర్పు: శ్రీనివాసరావు అయినాపురపు.

1. 'చైనా దు:ఖదాయిని' అని దేనికి పేరు?
2. 'అలీస్ ఇన్ వండర్ ల్యాండ్' ను ఎవరు వ్రాసారు?
3. 'డాన్యూబ్' నది ఎక్కడ ఉన్నది?
4. ఎట్నా అనేది ఏమిటి? ఎక్కడ ఉన్నది?
5. లెబనాన్ దేశ రాజధాని ఏది?
6. కేలరీ మీటర్ ఎలా ఉపయోగపడుతుంది?
7. $90^0$ కోణం ఎన్ని రేడియన్‌లకు సమానం?
8. తోరియమ్ యొక్క సంకేతం (symbol) ఏమిటి?
9. 'ఆర్.కె.నారాయణ్' ఏ రంగంలో ప్రముఖులు?
10. 'కొసీకెంట్ (cosecant)' అనే పదము ఏ శాస్త్రానికి సంబంధించినది?

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ మార్చి 15. మీ సమాధానములు క్రింది చిరునామాకు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఎలక్ట్రానిక్ మైలు (e-mail) ద్వారా గాని పంపవచ్చు.

**Mailing Address:**
**Editor, Sanghamitra,**
**12176 Vivacite Walk, Apt. B,**
**Saint Louis,**
**MO 63146.**

**e-mail : susri@sanghamitra.org or ainapura@yahoo.com**

**గోవులు - గొల్లలు**

ఏసుక్రీస్తు గొల్లలకాపరిగా, శ్రీకృష్ణుడు గోవులకాపరిగా అవతారపురుషులుగా జన్మించిన విషయం మనకి తెలిసినదే కదా! వారు ఒకరినొకరు కలవడం జరిగితే, కరచాలనము చేసికొంటారు. అంతేకాక వారున్న ప్రదేశము దివ్యమైన శక్తితో నిండిపోతుంది. గురువులు ప్రకృతి శక్తియొక్క రూపములు (కనిపించే దైవాలే!). వారికి సదా సర్వజీవకోటిపై అనిర్వచనీయమైన ప్రేమ పొంగి ప్రవహిస్తూ ఉంటుంది.

కాని, ఆవులు మరియు గొల్లలు (శిష్యులు అని చెప్పుకునేవారు) ఎప్పుడూ పోట్లాడుకుంటూనే ఉంటాయి. అవి వాటి వాటి (వారు వారి వారి) గురువుల అంతిమ లక్ష్యములు ఒకటేనని, అది ఈ విశ్వమును శాంతితో, ఆనందమయమైన ప్రదేశముగా తీర్చిదిద్దాలని అనే విషయమును అర్థం చేసుకోవాలి. వారు ఎంచుకున్న బాటలే వేరు. అంతే!